నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కరీంనగర్

శుక్రవారం 13 అక్టోబర్ 2023 FRIDAY, OCTOBER 13, 2023 | KARIMNAGAR | పేజీలు : 16 PAGES




సిరిసిల్ల టౌన్: మొదటి బైపాస్ రోడ్డులో సభా ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ రమణ, చిత్రంలో నాఫ్స్‌కాబ్ చైర్మన్ కొండూరి, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ

**ఈ నెల 15 నుంచే ఎన్నికల శంఖారావం**

# అధినేత వస్తున్నారహో..




- హుస్నాబాద్ గడ్డ నుంచే ప్రచారానికి శ్రీకారం
- మొదటి విడుత పూర్వపు జిల్లాలోని ఆరు నియోజకవర్గాల్లో ప్రజా ఆశీర్వాద సభలు
- నామినేషన్ల తర్వాత మిగిలిన నియోజకవర్గాల్లో..
- విజయవంతం కోసం బీఆర్ఎస్ శ్రేణుల సన్నాహాలు
- ప్రచారంలో దూసుకెళ్తున్న గులాబీ అభ్యర్థులు
- ప్రతిపక్షాల గుండెల్లో రైళ్లు

అన్ని పార్టీల కంటే ముందుగానే అభ్యర్థులను ప్రకటించి తమకు ఏ పార్టీ సాటి లేదని నిరూపించిన బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్, అదే ఊపుతో ఎన్నికల సమరాంగణంలోకి అడుగుపెట్టబోతున్నారు. తనకు రెండు సార్లు కలిసొచ్చిన హుస్నాబాద్ గడ్డ నుంచే మరోసారి శంఖారావం పూరించబోతున్నారు. ఈ నెల 15 నుంచి ప్రజా ఆశీర్వాద సభలకు శ్రీకారం చుడుతున్న ఆయన, వచ్చే నెల 7లోపు పూర్వపు కరీంనగర్ జిల్లాలోని హుస్నాబాద్ సహా ఆరు నియోజకవర్గాల్లో పర్యటించనున్నారు. అధినేత సభలను విజయవంతం చేసేందుకు బీఆర్ఎస్ జిల్లా శ్రేణులు ఇప్పటికే రంగంలోకి దిగాయి. సన్నాహక సమావేశాలు నిర్వహిస్తూ, భారీగా జన సమీకరణ చేసేందుకు దిశానిర్దేశం చేస్తున్నాయి. మరోవైపు గులాబీ అభ్యర్థులు ప్రచారంలో దూసుకెళ్తుండగా, ప్రతిపక్ష పార్టీలు కలవర పడుతున్నాయి. ఇప్పటికీ కాంగ్రెస్, బీజేపీ అభ్యర్థులు ఖరారు కాకపోవడం, సీటు కోసం పదే పదే ఢిల్లీకి వెళ్లడం, టికెట్లు అమ్ముకుంటున్నారనే ఆరోపణలు రావడంతో ఆ పార్టీ శ్రేణులు తీవ్ర అసహనంలో మునిగిపోయాయి.

**- కరీంనగర్, అక్టోబర్ 12 (నమస్తే తెలంగాణప్రతినిధి)**

### సీఎం కేసీఆర్ పర్యటన షెడ్యూల్

| తేదీ | నియోజకవర్గం |
|---|---|
| అక్టోబర్ 15 | హుస్నాబాద్ |
| అక్టోబర్ 17 | సిరిసిల్ల |
| నవంబర్ 2 | ధర్మపురి |
| నవంబర్ 3 | కోరుట్ల |
| నవంబర్ 7 | మంథని, పెద్దపల్లి |

..మధ్యపేజీలో



### బీఆర్ఎస్ క్యాంపెయిన్ ఇన్‌చార్జిలు వీరే

| నియోజకవర్గం | ఇన్‌చార్జి |
|---|---|
| జగిత్యాల | ఎమ్మెల్సీ ఎల్ రమణ, మాజీ మంత్రి రాజేశం గౌడ్ |
| రామగుండం | మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు |
| మంథని | ఐడీసీ మాజీ చైర్మన్ ఈద శంకర్‌రెడ్డి |
| పెద్దపల్లి | రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్‌సింగ్ |
| చొప్పదండి | రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌరసరఫరాల శాఖల మంత్రి గంగుల కమలాకర్ |
| వేములవాడ | రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ |
| మానకొండూర్ | సుడా చైర్మన్ జీవీ రామకృష్ణారావు |





# కార్యకర్తలకు అండగా ఉంటా

- భవిష్యత్తు బాధ్యత నాదే • మంత్రి గంగుల కమలాకర్
- బీఆర్ఎస్‌లో పలువురు యువకుల చేరిక

.. 2లో

కరీంనగర్: పార్టీలో చేరిన నాయకులకు గులాబీ కండువా కప్పి ఆహ్వానిస్తున్న మంత్రి గంగుల కమలాకర్, పక్కన మేయర్ సునీల్‌రావు

# క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

- చెక్‌పోస్టుల వద్ద కట్టుదిట్టంగా వ్యవహరించాలి • సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలి • ఎన్నికల నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి • కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బీ గోపి

.. 3లో

# తెలంగాణ పాలన అద్భుతం

- దేశానికే దిక్సూచీగా ఉంది
- భావి ప్రధాని సీఎం కేసీఆర్
- మా రాష్ట్రంలో పార్టీని విస్తరిస్తాం
- కాంగ్రెస్, బీజేపీ మోసకారి పార్టీలు
- కరీంనగర్ సిటీ అద్భుతంగా వెలిగిపోతోంది
- అరుణాచల్ ప్రదేశ్ మాజీ ఎమ్మెల్యేల వెల్లడి
- మంత్రి గంగుల కమలాకర్, వినోద్‌కుమార్‌ను కలిసిన బృందం

.. 12లో

కరీంనగర్: వినోద్‌కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అరుణాచల్ ప్రదేశ్ మాజీ ఎమ్మెల్యేలు

